# కరెంట్ అఫైర్స్

## జాతీయం

**1.** రెండోసారి ప్రధాని బాధ్యతలు చేపట్టిన అనంతరం నరేంద్ర మోదీ తొలిసారిగా ఏ రోజున మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రసంగించారు? (ఈ ప్రసంగంలో జల సంరక్షణను ప్రముఖంగా ప్రస్తావించారు. నీటి సంరక్షణ కార్యక్రమాల వివరాలను 'జన్‌శక్తి 4 జల్‌శక్తి' హ్యాష్‌ట్యాగ్‌తో పంపించాలని సూచించారు.)

1) 2019 జూన్ 9　　2) 2019 జూన్ 16

3) 2019 జూన్ 23　　4) 2019 జూన్ 30

**2.** డిజిటల్ లావాదేవీలకు ఊతమివ్వడంలో భాగంగా భారతీయ రిజర్వు బ్యాంకు ఏ రోజు నుంచి ఆర్టీజీఎస్, నెఫ్ట్ వ్యవస్థలపై ఉన్న అన్ని ఛార్జీలను ఎత్తివేసింది? (రియల్ టైం గ్రాస్ సెటిల్మెంట్ - ఆర్టీజీఎస్ వ్యవస్థను భారీ నగదు బదిలీకి వాడుతుండగా, నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ - నెఫ్ట్‌ను రూ. 2 లక్షల వరకు బదిలీకి వినియోగిస్తున్నారు.)

1) 2019 ఏప్రిల్ 1　　2) 2019 మే 1

3) 2019 జులై 1　　4) 2019 ఆగస్టు 1

**3.** పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పెట్రోలియం కన్జర్వేషన్ రిసెర్చ్ అసోసియేషన్ (పీసీఆర్ఏ) పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న జాతీయ క్విజ్ పోటీ ఏది?

1) సక్షమ్　　2) ప్రథమ్　　3) అభ్యాస్　　4) చరిత్

**4.** అక్రమ బొగ్గు తవ్వకాలను అరికట్టడంలో విఫలమైనందుకు నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ) విధించిన రూ. 100 కోట్ల జరిమానాను కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ)లో జమ చేయాలని సుప్రీంకోర్టు ఏ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది?

1) ఒడిశా　　2) పశ్చిమ్ బంగా　　3) మణిపూర్　　4) మేఘాలయ

**సమాధానాలు:** 1-4; 2-3; 3-1; 4-4.

## అంతర్జాతీయం

**1.** టెక్నాలజీని సామాన్యుల చెంతకు చేర్చేందుకు '5-ఐ' విధానం పాటించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏ సదస్సు సందర్భంగా పిలుపునిచ్చారు? (మోదీ పేర్కొన్న '5-ఐ' విధానంలో ఇంక్లూజివ్‌నెస్ - సమ్మిళిత, ఇండిజినైజేషన్ - స్థానికీకరణ, ఇన్నోవేషన్ - ఆవిష్కరణ, ఇన్వెస్ట్‌మెంట్ ఇన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ - మౌలిక సదుపాయాల్లో పెట్టుబడి, ఇంటర్నేషనల్ కో ఆపరేషన్ - అంతర్జాతీయ సహకారం ఉన్నాయి.)

1) సార్క్ సదస్సు　　2) జీ8 సదస్సు　　3) బ్రిక్స్ సదస్సు　　4) జీ20 సదస్సు

**2.** ఏ దేశంలో అయిదున్నరేళ్ల కాలంలో 7,500 మంది చిన్నారులు మరణించడమో, గాయపడటమో జరిగిందని ఐక్యరాజ్య సమితి ఇటీవల తన నివేదికలో పేర్కొంది? (వైమానిక దాడులు, ఆత్మాహుతి దాడులు, ఘర్షణలు తదితర కారణాల వల్ల ఈ పరిస్థితి తలెత్తినట్లు పేర్కొంది.)

1) ఇరాన్　　2) యెమెన్　　3) ఉత్తర కొరియా　　4) ఇరాక్

**3.** బిల్ అండ్ మిలిందా గేట్స్ ఫౌండేషన్‌తో పాటు మరో నాలుగు స్వచ్ఛంద సంస్థలకు కలిపి 3.6 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 25,000 కోట్లు) భారీ విరాళాన్ని ప్రకటించిన ప్రముఖ వ్యాపారవేత్త?

1) బిల్‌గేట్స్　　2) మార్క్ జుకర్‌బర్గ్　　3) వారెన్ బఫెట్　　4) జెఫ్ బెజోస్

**4.** అమెరికా ఏ దేశానికి చెందిన బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ)ను అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది?

1) పాకిస్థాన్　　2) అఫ్గానిస్థాన్　　3) ఉత్తర కొరియా　　4) ఇరాన్

**5.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ ప్లాంట్‌ను అబుదాబిలో నిర్మించారు.

బి) నూర్ అబుదాబీ అని పిలుస్తున్న ఈ సోలార్ ఫామ్‌లో 1.177 గిగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. దుబాయ్‌లోని మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ సోలార్ పార్కు సామర్థ్యం (1 గిగావాట్) కంటే ఇది కొంచెం ఎక్కువ.

సి) నూర్ అబుదాబీని స్థానిక ప్రభుత్వంతోపాటు జపాన్‌కు చెందిన మారుబెని కార్పొరేషన్, చైనాకు చెందిన జింకో సోలార్ హోల్డింగ్‌లు సంయుక్తంగా నిర్మించాయి.

డి) మొత్తం 8 చ.కి.మీ. విస్తీర్ణంలో సుమారు 32 లక్షల సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేశారు.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే

3) ఎ, బి, సి మాత్రమే 4) అన్నీ

**సమాధానాలు:** 1-4; 2-2; 3-3; 4-1; 5-4.

## రాష్ట్రీయం

**1.** తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ (లీగల్ సర్వీసెస్ అథారిటీ) ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమితులైన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి ఎవరు? (గతంలో ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఉన్న జస్టిస్ వి. రామసుబ్రమణియన్ హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు.)

1) జస్టిస్ పి.వి.సంజయ్ కుమార్ 2) జస్టిస్ ఎం.ఎస్.రామచంద్రరావు

3) జస్టిస్ ఎ.రాజశేఖర్ రెడ్డి 4) జస్టిస్ పి.నవీన్‌రావు

**2.** తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ (టీఏఎఫ్ఆర్‌సీ - తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ) ఛైర్మన్‌గా తిరిగి ఎవరు నియమితులయ్యారు? (హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి అయిన ఈయన 2015 జులై 22 నుంచి 2018 జులై 21వ తేదీ వరకు మూడేళ్లపాటు ఈ కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు.)

1) జస్టిస్ పి.స్వరూప్‌రెడ్డి 2) జస్టిస్ మంజూర్ హుస్సేన్

3) జస్టిస్ జీవీ లక్ష్మణ్‌రావు 4) జస్టిస్ కె.రవీందర్‌రెడ్డి

**3.** ఇటీవల హైదరాబాద్‌లో మరణించిన ప్రముఖ నటి, దర్శకురాలు విజయనిర్మల అత్యధిక చిత్రాలకు (44 చిత్రాలు) దర్శకత్వం వహించిన మహిళా దర్శకురాలిగా ఏ సంవత్సరంలో గిన్నిస్ రికార్డు సృష్టించారు?

1) 2000 2) 2002 3) 2004 4) 2006

**4.** జల వివాదాలు, గోదావరి జలాల సమర్థ వినియోగం, విభజన సమస్యల పరిష్కారం కోసం తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల తొలి అధికారిక సమావేశం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ఏ రోజున జరిగింది?

1) 2019 జూన్ 22 2) 2019 జూన్ 24

3) 2019 జూన్ 26 4) 2019 జూన్ 28

**5.** సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ అడ్వొకేట్ ఆన్ రికార్డ్స్ (ఏఓఆర్)గా ఎవరు నియమితులయ్యారు?

1) టీఆర్ అంధ్యార్జున 2) అల్తాఫ్ అహ్మద్

3) జి.నాగేశ్వర్‌రెడ్డి 4) ఎల్.సుందరమూర్తి

**6.** ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు (పీపీఏలు), చెల్లింపులు, ఏపీ ట్రాన్స్‌కో చేపట్టిన వివిధ ప్రాజెక్టులను సమీక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎవరి అధ్యక్షతన నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది? (ఈయన ఏపీఎస్‌పీడీసీఎల్ మాజీ సీఎండీ)

1) సీహెచ్‌వీఎస్ సుబ్బారావు 2) పి.గోపాలరెడ్డి

3) కె.రామచంద్రారెడ్డి 4) ఎల్.వి.సత్యనారాయణ

**7.** ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా 2019 జులై 24న ఎవరు ప్రమాణ స్వీకారం చేశారు? (ఈయనతో హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సి.ప్రవీణ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈయన ఒడిశాకు చెందినవారు)

1) బిశ్వభూషణ్ హరిచందన్ 2) విద్యాసాగర్ రావు

3) సత్యపాల్ మాలిక్ 4) ఆనందీబెన్ పటేల్

**సమాధానాలు:** 1-1; 2-1; 3-2; 4-4; 5-3; 6-2; 7-1.

## ఇతరాలు

**1.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) గ్లోబల్ కన్సల్టింగ్ సంస్థ మెర్సర్ 25వ 'కాస్ట్ ఆఫ్ లివింగ్ సర్వే' ప్రకారం భారత్‌లో అత్యంత ఖరీదైన నగరంగా ముంబయి నిలిచింది. ఇది ఆసియాలో తొలి 20 స్థానాల్లో చోటు దక్కించుకోగా, ప్రపంచంలో 67వ ర్యాంకు సాధించింది.

బి) ప్రపంచ వ్యాప్తంగా జీవన వ్యయంపై 209 నగరాల్లో మెర్సర్ సంస్థ ఈ సర్వే నిర్వహించింది. దిల్లీ (118), చెన్నై (154), బెంగళూరు (179), కోల్‌కతా (189) నగరాలు కూడా అత్యంత ఖరీదైన నగరాల జాబితాలో ఉన్నాయి.

సి) ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరాలుగా తొలి మూడు స్థానాల్లో వరుసగా హాంకాంగ్, టోక్యో, సింగపూర్ నిలిచాయి.

డి) తక్కువ ఖరీదైన నగరాలుగా ట్యునిస్ (209), తాష్కెంట్ (208), కరాచీ (207) నిలిచాయి.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) అన్నీ

**2.** దేశంలో అన్ని మతాలవారి కంటే ఏ మతస్థుల్లో నిరుద్యోగం అధికంగా ఉందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు తెలిపింది?

1) క్రైస్తవులు 2) హిందువులు 3) ముస్లింలు 4) సిక్కులు

**3.** లండన్‌లో ప్రదానం చేసిన మూడో వార్షిక యూకే - ఇండియా అవార్డుల్లో లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఎవరు గెలుచుకున్నారు? (గతంలో ఈయన బ్రిటన్ మహారాణి నుంచి నైట్‌హుడ్ పురస్కారాన్ని, భారత ప్రభుత్వం నుంచి పద్మభూషణ్ పురస్కారాన్ని గెలుచుకున్నారు. తాజా పురస్కారాల్లో సోషల్ ఇంపాక్ట్ పురస్కారాన్ని బ్రిటిష్ టెలికాం సంస్థ, మార్కెట్ ఎంట్రంట్ ఆఫ్ ది ఇయర్ పురస్కారాన్ని ఓయో సంస్థ గెలుచుకున్నాయి. భారత్, బ్రిటిష్ ప్రేక్షకులకు సుపరిచితుడైన నటుడు కునాల్ నయ్యర్ గ్లోబల్ ఇండియన్ ఐకాన్ ఆఫ్ ది ఇయర్ పురస్కారాన్ని గెలుచుకున్నారు)

1) సర్ ఎల్ఎస్ లౌరీ 2) సర్ మార్క్ ట్యూలీ

3) సర్ డేవిడ్ బోయీ 4) సర్ రాబర్ట్ మోర్లీ

**4.** దేశానికి మెరికల్లాంటి యువ క్రికెటర్లను అందించే బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) డైరెక్టర్‌గా 2019 జులై 1న ఎవరు బాధ్యతలు స్వీకరించారు? (ఈయన రెండేళ్లపాటు ఈ పదవిలో ఉంటారు.)

1) సచిన్ తెందూల్కర్ 2) సౌరవ్ గంగూలీ

3) రాహుల్ ద్రవిడ్ 4) వీవీఎస్ లక్ష్మణ్

**సమాధానాలు:** 1-4; 2-1; 3-2; 4-3.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**